పద పద పద పదమని
పెదవులిలా పరిగెడితే..
పరి పరి పరి పరివిధముల
మది వలదని వారిస్తే..
పరుగుతుందే మరికాయాసం..
పెదవడుగుతుందే చెలి సావాసం..
పాపం బాధ చూసి
రెండు పెదవులొక్కట్టవ్వగా..
ప్రాణం పోయినట్టే పోయి వస్తే..

పడి పడి లేచే..
పడి పడి లేచే
పడి పడి లే..చే మనసూ
ప్రణయం లోనూ.. ప్రణయం తోనే..
పరిచయమడిగే.. మనసూ..
అది నువ్వనీ.. నీకే తెలుసూ.. ఊ.. ఊ.. ఊ..

ఊ.. చిత్రంగా ఉందే చెలీ..
చెలి చెంపే నీ కౌగిలీ..

నా.. బంధీగా ఉంటే సరే..
చలి కాదా మారి వేసవీ..

తపస్సు చేసి చినుకే
నీ తనువు తాకెనే..

నీ అడుగు వెంట నడిచీ..
వసంతమొచ్చెనే..

విసిరావలా.. మాటే వలలా..
కదిలానిలా..

ఆ.. ఆ.. పడి పడి లేచే..
పడి పడి లేచే
పడి పడి లే..చే మనసూ
ప్రణయం లోనూ..
ప్రణయం తోనే..
పరిచయమడిగే.. మనసూ..
అది నువ్వనీ.. నీకే తెలుసూ.. ఊ.. ఊ.. ఊ..